www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

శుక్రవారం
10-04-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 109

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 4

## వెంకటాపూర్ లో మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యక్షం!

- సమస్యలను ఏకరువు పెట్టిన గ్రామస్తులు
- కేసీఆర్ చిత్రపటాన్ని మనిషికి అలంకరించి వినూత్న నిరసన తెలిపిన గ్రామస్తులు

2



## మెదక్ ఆర్టీసీ డిపోను మోడ్రన్‌గా తీర్చిదిద్దుతా

- రామాయంపేట లో ఎక్స్‌ప్రెస్ బస్టాండ్ గా అభివృద్ధి
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



2



# ప్రాణాలు తీస్తున్న రహదారి!




- ప్రమాదాలకు నిలయంగా దౌల్తాబాద్–సంగారెడ్డి మార్గం
- గుంతలమయంగా మారిన రోడ్డు
- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని పాలకులు, అధికారులు

సంగారెడ్డి జిల్లాలోని నర్సాపూర్–సంగారెడ్డి ప్రధాన రహదారి ముఖ్యంగా హత్నూర మండలం దౌల్తాబాద్ నుండి సంగారెడ్డి వరకు విస్తరించిన మార్గం రోజురోజుకు ప్రమాదాలకు కేంద్రబిందువుగా మారుతోంది. అభివృద్ధి పేరిట చుట్టుపక్కల ప్రైవేట్ పరిశ్రమలు పెరుగుతున్నప్పటికీ ఆ మేరకు రహదారి సదుపాయాలు మెరుగుపడకపోవడం వల్ల అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ రహదారి వెంట అనేక పరిశ్రమలు ఏర్పడటంతో భారీ వాహనాల రాకపోకలు గణనీయంగా పెరిగాయి. పరిశ్రమలకు సరుకు రవాణా చేసే లారీలతో పాటు కార్మికులు ఉపయోగించే ద్విచక్ర వాహనాలు కూడా అధికంగా సంచరిస్తున్నాయి. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ ఉపాధి పొందుతున్న కార్మికులు తమ జీవనోపాధి కోసం రాత్రింబగలు శ్రమిస్తూ కాలినడకననే ప్రయాణించాల్సి వస్తోంది.

- హత్నూర, (సిరి న్యూస్)

4

## పాఠశాల స్థలం కబ్జాకు యత్నం!

- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- కలెక్టర్ తీరుపై తీవ్ర అసంతృప్తి

3



పటాన్‌చెరు పట్టణం నడిబొడ్డున ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ స్థలాన్ని కబ్జా చేసేందుకు కుట్ర జరుగుతోందని, దాని భాగంగానే పాఠశాల భవనాన్ని రాత్రికి రాత్రే కూల్చివేశారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. గురువారం బీజేపీ నాయకులతో కలిసి పటాన్‌చెరు శ్రీనగర్ కాలనీలో కూల్చివేతకు గురైన భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను ఫోన్ చేసి కలెక్టర్‌కు, డీసీపీకి ఫిర్యాదు చేసే వరకు కూల్చివేతలు కొనసాగాయని తెలిపారు. అధికారుల తీరుపై ఎంపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల పాలనలో జరిగిన భూమి కబ్జాలు ఒక ఎత్తు అయితే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విచ్చల విడిగా ఎవరికీ నచ్చిన రీతిలో వారు ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, పాఠశాల భూములను ఆక్రమించడం జరుగుతోందని విమర్శించారు. భారతదేశంలో అమల్లో ఉన్న చట్టాలకు పటాన్‌చెరు నియోజకవర్గంలో సంబంధమే లేనట్టుగా అధికారంలో ఉన్న కొంతమంది ప్రజాప్రతినిధులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం బాధాకరమని అన్నారు.

- రామచంద్రపురం,(సిరి న్యూస్)

## అసాంఘిక కార్యకలాపాలపై నిఘా!

- మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ
- సాయంత్రం వాహనాల తనిఖీలు తప్పనిసరి
- మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు



3

### ఇంటిగ్రేటెడ్ స్కూల్ తరలింపుపై కాంగ్రెస్ ఫైర్

స్కూల్ తరలింపు ఆలోచన మాను కోవాలి కాంగ్రెస్ నాయకులు



2

# వెంకటాపూర్‌లో మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యక్షం!

- సమస్యలను ఏకరువు పెట్టిన గ్రామస్తులు
- కేసీఆర్ చిత్రపటాన్ని మనిషికి అలంకరించి వినూత్న నిరసన తెలిపిన గ్రామస్తులు



**తూప్రాన్, ఏప్రిల్ 9 (సిరిన్యూస్):** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం, గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేసీఆర్ తూప్రాన్ మండలం వెంకటాపూర్ గ్రామానికి వచ్చాడు...అవును మీరు వింటున్నది నిజమే..కేసీఆర్ గ్రామానికి వచ్చాడని గ్రామస్తులు తమ సమస్యలను ఏకరువు పెడుతూ వినతిపత్రాలు అందించారు. వివరాల్లోకి వెళ్తే..తూప్రాన్ మున్సిపల్ పరిధిలో వెంకటాపూర్ గ్రామస్తులు మా గ్రామానికి కేసీఆర్ వచ్చిండు.. మా సమస్యలు తీరుతాయి అనే నినాదం మీద వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామ ప్రజలు పాల్గొని కేసీఆర్ చిత్రాన్ని మనిషికి అలంకరించి గ్రామంలోని పలు వీధుల గుండా తిప్పుతూ నిరసన వ్యక్తం చేశారు. మా గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, శానిటేషన్ సరైన క్రమంలో లేనందున మా గ్రామానికి కేసీఆర్ వచ్చిన సందర్భంగా గ్రామస్తులందరూ కేసీఆర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ముఖ్యంగా గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఫామ్ హౌస్ లో సేద తీరే దానిపై వెంకటాపూర్ గ్రామ ప్రజలు ఈ విధంగా కేసీఆర్ చిత్ర పటాన్ని మనిషికి అలంకరించి వీధి వీధినా తిప్పుకుంటూ బాధను వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులను అసెంబ్లీ చర్చల్లో పాల్గొని మాట్లాడాల్సి ఉండగా పట్టీపట్టనట్లు కేసీఆర్ వ్యవహారంపై వెంకటాపూర్ గ్రామ ప్రజలు ఆందోళన చెందుతూ నిరసన తెలిపారు. ఇందులో గ్రామంలోని యువకులు, మహిళలు, పలువురు పాల్గొన్నారు.



## ఆర్టీసీ ఆర్ఎంకు కాంగ్రెస్ కౌన్సిలర్ల విజ్ఞప్తి

**రామాయంపేట, ఏప్రిల్ 9(సిరి న్యూస్):** రామాయంపేట మున్సిపాలిటీలో ఎక్స్‌ప్రెస్ బస్టాండ్, బస్ డిపో, పాత బస్టాండ్ పునరుద్ధరణ, బస్టాండ్ లో కొత్త టాయిలెట్స్ ప్రతిపాదనల గురించి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు మెదక్ బస్ డిపో రీజినల్ మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, పుట్టి సందీప్, గుగులోత్ రవి, డి సి సి వైస్ ప్రెసిడెంట్ చింతల యాదగిరి, డి సి సి కార్యదర్శి పోచమ్మల గణేష్, సీనియర్ నాయకులు భైరం కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు చిలుక విరాట్, సుధీర్ గౌడ్ పాల్గొన్నారు..

# రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన తహసీల్దార్

**వెల్దుర్తి ఏప్రిల్, 09 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం మండలంలో గల (25)రేషన్ దుకాణాల డీలర్లతో మండల తహసిల్దార్ శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో అందరు 3 నెలల రేషన్ బియ్యం వచ్చినందున రేషన్ కార్డు దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టోకాన్ పద్ధతి ద్వార అందరికి టోకాన్స్ ఇచ్చి పద్ధతి ప్రకారం బియ్యం పంపిణి చేయవలెను అని సూచించారు. అందరు తప్పకుండ స్టాక్ రిజిస్టర్ ను నిర్వహణ చేయాలని అలాగే రేషన్ దుకాణం వద్ద బోర్డు పెట్టాలని సూచించారు. లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ జేయవద్దు అని, స్టాక్ రిజిస్టర్ ను సక్రమముగా నిర్వహణ చేయాలని తాహాసిల్దార్ ఆదేశించారు. అలాగే లబ్దిదారులకు చెందవలసిన బియ్యాన్ని అడ్డదారి పట్టించినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని తాహాసిల్దార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్, రెవెన్యూ సిబ్బంది, రేషన్ దుకాణపు డీలర్లు పాల్గొన్నారు.





# మెదక్ ఆర్టీసీ డిపోను మోడ్రన్‌గా తీర్చిదిద్దుతా

- రామాయంపేట లో ఎక్స్‌ప్రెస్ బస్టాండ్ గా అభివృద్ధి
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

మెదక్, ఏప్రిల్,09(సిరిన్యూస్) మెదక్ ఆర్టీసీ డిపో ను మోడ్రన్ గా తీర్చి దిద్దుతామని, రామాయంపేట ను ఎక్స్ప్రస్ డిపోగా అభివృద్ధి చేస్తామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రయాణికులకు శుభవార్త చెప్పారు.గురువారం రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడారు.చర్చల అనంతరం ఆర్టీసీ అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. మెదక్ డిపోను మోడర్న్‌గా మార్చడంతో పాటు రామాయంపేట డిపోను ఎక్స్‌ప్రెస్ డిపోగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. ఆర్టీసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే డిపోను పరిశీలించి ప్లాట్‌ఫారమ్‌ల విస్తరణ, బస్సులు మరియు డ్రైవర్ల కొరత నివారణ, పాత బస్సుల స్థానంలో కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అదేవిధంగా రామాయంపేట బస్ స్టాండ్‌లో ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేలా మరుగుదొడ్ల పునర్నిర్మాణ పనులు కూడా చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,పట్టణ పార్టీ అధ్యక్షులు గంగాధర్, కౌన్సిలర్ లు మన్సూర్, శివరామకృష్ణ, నాయకులు ఆవారి చంద్రశేఖర్, రాగి అశోక్, బొజ్జ పవన్, రాములు, మహ్మద్ సమీయుద్దీన్, బాలరాజ్ యాదవ్, ఉమర్, మెసన్ బిన్ అబ్దుల్లా, అబ్దుల్ సత్తార్, శంకర్ గౌడ్, ఎం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

- బోయిని విక్రమ్, గంట రాజు, భువనగిరి శంకర్ కుటుంబాల పరామర్శ..
- కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ ఏప్రిల్ 09(సిరిన్యూస్)** మెదక్ పట్టణానికి చెందిన పలువురు ఇటీవల మరణించడం వారి కుటుంబాలను గురువారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు బోయిని విక్రమ్,మాజీ ఏఎంసీ చైర్మన్ గంట రాజు, అలాగే టీ న్యూస్ విలేకరి బోనగిరి చంద్రశేఖర్ తండ్రి బోనగిరి శంకర్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సందర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు మనోధైర్యం నింపుతూ, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎం గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు మన్సూర్, శివరామకృష్ణ, మాజీ కౌన్సిలర్ సమీయొద్దీన్, నాయకులు ఆవారి చంద్రశేఖర్, బాలకృష్ణ, బాలరాజు యాదవ్, సిద్ధిరాములు, ఎండి మైసన్ తదితరులు ఉన్నారు.





# పాఠశాల స్థలం కబ్జాకు యత్నం!



**రామచంద్రపురం, ఏప్రిల్ 9 (సిరి న్యూస్):** పటాన్‌చెరు పట్టణం నడిబొడ్డున ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ స్థలాన్ని కబ్జా చేసేందుకు కుట్ర జరుగుతోందని, దాని భాగంగానే పాఠశాల భవనాన్ని రాత్రికి రాత్రే కూల్చివేశారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. గురువారం బీజేపీ నాయకులతో కలిసి పటాన్‌చెరు శ్రీనగర్ కాలనీలో కూల్చివేతకు గురైన భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను ఫోన్ చేసి కలెక్టర్‌కు, డీసీపీకి ఫిర్యాదు చేసే వరకు కూల్చివేతలు కొనసాగాయని తెలిపారు. అధికారుల తీరుపై ఎంపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల పాలనలో జరిగిన భూమి కబ్జాలు ఒక ఎత్తు అయితే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విచ్చలవిడిగా ఎవరికి నచ్చిన రీతిలో వారు ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, పాఠశాల భూములను ఆక్రమించడం జరుగుతోందని విమర్శించారు. భారతదేశంలో అమల్లో ఉన్న చట్టాలకు పటాన్‌చెరు నియోజకవర్గంలో సంబంధమే లేనట్టుగా అధికారంలో ఉన్న కొంతమంది ప్రజాప్రతినిధులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం బాధాకరమని అన్నారు.

### అనవసర కూల్చివేత..

జాతీయ రహదారి విస్తరణకు పాఠశాల భవనం అడ్డుగా లేకపోయినా, రాత్రివేళ భవనాన్ని కూల్చివేయడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

### కబ్జాదారులకు సహకారం..

1962కు పూర్వం నుంచే పాఠశాల కొనసాగుతోందని, భవన నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు, ప్రొసీడింగ్స్, సర్వే నివేదికలు అందుబాటులో ఉన్నప్పటికీ అధికారులు కబ్జాదారులకు అనుకూలంగా వ్యవహరించడం దురదృష్టకరమని విమర్శించారు.

### కోర్టు తీర్పుల ఉల్లంఘన...

స్థానికులు సృష్టించిన వివాదంలో కింది కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు అన్ని కోర్టుల్లోనూ ఓడిపోయినప్పటికీ, భూమిని కబ్జాదారులకు అప్పగించే ప్రయత్నాలు కొనసాగడం సరైంది కాదని హెచ్చరించారు. పాఠశాల ప్రహరీ ముందు ఉన్న దుకాణాలను తొలగించకుండా, లోపల ఉన్న భవనాన్ని రాత్రికి రాత్రే కూల్చివేయడం అంగీకరించలేని చర్య అని ఎంపీ వ్యాఖ్యానించారు.

- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- కలెక్టర్ తీరుపై తీవ్ర అసంతృప్తి



### ఎంపీ హెచ్చరిక...

"జాతీయ రహదారి విస్తరణకు ఈ పాఠశాల కూల్చివేతకు ఎలాంటి సంబంధం లేదు. ఇది కేవలం భూమి కబ్జా యత్నమే. వెంటనే సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలి. లేకపోతే స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతాం," అని రఘునందన్ రావు హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులు ఇలాంటి అక్రమాలకు వత్తాసు పలకడం సరికాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై నిఘా !

- మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ
- సాయంత్రం వాహనాల తనిఖీలు తప్పనిసరి.
- మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు

**మెదక్ , ఏప్రిల్, 09(సిరిన్యూస్)** జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పెట్టాలని జిల్లా ఎస్పీ డి. వి శ్రీనివాస రావు అన్నారు.గురువారం మెదక్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయన పరిశుభ్రతపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు త్వరగా న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల పనితీరుపై ఎస్‌హెచ్‌ఓ మహేష్ నుండి వివరాలు తెలుసుకొని, సీసీ కెమెరాలు సక్రమంగా పని చేసేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజూ సాయంత్రం వాహనాల తనిఖీలు తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఎస్‌పి విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని హితవు పలికారు.అప్పగించిన విధులను సమయానికి పూర్తి చేయాలని, అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఆసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సామాజిక విఘాతం కలిగించే అంశాలపై ముందస్తు సమాచారం సేకరించేందుకు పటిష్టమైన సమాచార వ్యవస్థను ఏర్పాటుచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారి వెంట మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎసై లు మల్లికార్జున్, విఠల్ సిబ్బంది ఉన్నారు.





# ప్రాణాలు తీస్తున్న రహదారి!

### ప్రమాదాలకు నిలయంగా దౌల్తాబాద్-సంగారెడ్డి మార్గం


### గుంతలమయంగా మారిన రోడ్డు

### ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని పాలకులు, అధికారులు

హత్నూర, (సిరి న్యూస్) సంగారెడ్డి జిల్లాలోని నర్సాపూర్-సంగారెడ్డి ప్రధాన రహదారి ముఖ్యంగా హత్నూర మండలం దౌల్తాబాద్ నుండి సంగారెడ్డి వరకు విస్తరించిన మార్గం రోజురోజుకు ప్రమాదాలకు కేంద్రబిందువుగా మారుతోంది. అభివృద్ధి పేరిట చుట్టుపక్కల ప్రైవేట్ పరిశ్రమలు పెరుగుతున్నప్పటికీ ఆ మేరకు రహదారి సదుపాయాలు మెరుగుపడకపోవడం వల్ల అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ రహదారి వెంట అనేక పరిశ్రమలు ఏర్పడటంతో భారీ వాహనాల రాకపోకలు గణనీయంగా పెరిగాయి. పరిశ్రమలకు సరుకు రవాణా చేసే లారీలతో పాటు కార్మికులు ఉపయోగించే ద్విచక్ర వాహనాలు కూడా అధికంగా సంచరిస్తున్నాయి. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ ఉపాధి పొందుతున్న కార్మికులు తమ జీవనోపాధి కోసం రాత్రింబగలు శ్రమిస్తూ కాలినడకననే ప్రయాణించాల్సి వస్తోంది.

## రోడ్లన్నీ అస్తవ్యస్తం..

దౌల్తాబాద్ నుండి సంగారెడ్డి వెళ్ళే ప్రధాన రహదారి పరిస్థితి మాత్రం దారుణంగా ఉంది. అనేక చోట్ల గుంతలు పడి, రోడ్డు పూర్తిగా దెబ్బతింది. రాత్రివేళల్లో సరైన వీధి దీపాలు లేకపోవడంతో చిమ్మ చీకటిలో ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారుతోంది. ఈ పరిస్థితుల్లో కాలినడకన వెళ్లే కార్మికులు వాహనాల కింద పడి మృత్యువాత పడిన ఘటనలు తరచూ వెలుగుచూస్తున్నాయి. స్థానికుల వాదన ప్రకారం రహదారి విస్తరణ, మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటు వంటి ప్రాథమిక సదుపాయాలు లేకపోవడమే ప్రమాదాలకు ప్రధాన కారణమని అంటున్నారు. పరిశ్రమల యాజమాన్యాలు కూడా తమ బాధ్యతగా కనీస భద్రతా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు, కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రహదారి మరమ్మతులు చేపట్టడం, వీధి దీపాలు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేయడం వంటి చర్యలు చేపట్టకపోతే ప్రమాదాలు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ ప్రమాదకర రహదారిని సురక్షితంగా మార్చే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. లేకపోతే ఈ రహదారి మరిన్ని అమాయక ప్రాణాలను బలిగొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో మల్కాపూర్ శివారులో ఉన్న రెస్టియల్ పరిశ్రమ సమీపంలో ఎదురు గా వస్తున్న ద్విచక్ర వహనాని ఢీకొని ఓ వ్యక్తి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు.



### ప్రజా అభీష్టం గౌరవించాలి

# ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

### నల్తూర్ లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు శ్రీకారం

**జిన్నారం ఏప్రిల్ 09 సిరి న్యూస్ :** జిన్నారం మున్సిపల్ పరిధిలోని నల్తూరు గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పై నిన్న కలెక్టర్ తో మాట్లాడిన విషయంపై గురువారం జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు అంతా కలిసి పటాన్చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నల్తూర్ గ్రామంలోనే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కలిసామని తెలిపారు. నల్తూర్ గ్రామం సర్వే నెంబరు 158 లో మంజూరు అయిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవనాన్ని నల్తూర్ లోనే కొనసాగించాలని వారు విన్నవించారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.





# ఇంటిగ్రేటెడ్ స్కూల్ తరలింపు పై కాంగ్రెస్ ఫైర్

### స్కూల్ తరలింపు ఆలోచన మానుకోవాలి

**జిన్నారం ఏప్రిల్ 09 సిరి న్యూస్ :** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని నల్తూరు గ్రామంలో మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని కక్షపూరితంగా కావాలని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పోచారం గ్రామానికి మంజూరు చేయాలని, కలెక్టర్ కు రాతపూర్వకంగా ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. జిన్నారం మున్సిపాలిటీ నల్తూరు గ్రామంలో మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని యధావిధిగా నల్తూరు లోనే ఏర్పాటుకు, అన్ని పార్టీలు సహకరించాలని వారు కోరారు. గతంలో మోడల్ స్కూల్ మండల కేంద్రంలో నిర్మించాలనుకున్నారు. కానీ స్కూల్ ని బొల్లారం కి తరలించడంలో కొంతమంది నాయకులు సహకారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇంటిగ్రేడ్ స్కూల్ షిఫ్ట్ నిర్ణయం వెంటనే ఉపసంహరించాలి అని కాంగ్రెస్ శ్రేణులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, వడ్డే కృష్ణ, కౌన్సిలర్ పర్వతాలు యాదవ్, నరేందర్ గౌడ్, ఎర్రవల్లి ప్రవీణ్, నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

